



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :52 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ 24 సోమవారం నవంబర్ 2025



2

## ఈ నెల 28న అమరావతికి

# కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ..

-ఆర్బీఐ సహా 25 బ్యాంకులకు భూమిపూజ చేయనున్న కేంద్ర మంత్రి -హాజరుకానున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

-రాజధానిని ఆర్థిక కేంద్రంగా మార్చే దిశగా కీలక అడుగు-ఆర్బీఐ సహా పలు జాతీయ, ప్రైవేట్ బ్యాంకుల భవనాలకు భూమి పూజ

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో మరో కీలక ఘట్టానికి రంగం సిద్ధమైంది. రాష్ట్రంలో ఆర్థిక కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా అమరావతిని తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా, ఈ నెల 28న ఒకేసారి 25 బ్యాంకుల భవన నిర్మాణాలకు భూమి పూజ జరగనుంది. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేయనున్నారు. అమరావతిలోని సీఆర్‌డీఏ (%జ=ణా%) ప్రధాన కార్యాలయం సమీపంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ (%=దీ×%) సహా మొత్తం 25 జాతీయ, ప్రైవేట్, ప్రభుత్వ రంగ బ్యాంకులకు చెందిన నూతన భవనాలు,

## యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను కలిసిన నందమూరి బాలకృష్ణ

-లక్నోలో బాలకృష్ణ సందడి

-సీఎం యోగి ఆదిత్యనాథ్ తో మర్యాదపూర్వక భేటీ

-అఖండ-2 ప్రమోషన్లతో బాలయ్య బిజీ



2

## బంగాళాఖాతంలో ‘సెన్యార్’...

### ముంచుకొస్తున్న తుపాను ముప్పు

-బంగాళాఖాతంలో బలపడుతున్న అల్పపీడనం

-రాగల కొన్ని రోజుల్లో తుపానుగా మారే అవకాశం

-అండమాన్ నికోబార్ దీవులకు భారీ వర్ష సూచన

-మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని హెచ్చరిక

-తుపాను గమనంపై ప్రస్తుతానికి వీడని అనిశ్చితి




2

## బీహార్ ఎన్నికల్లో

# రిగ్గింగ్..

### ప్రశాంత్ కిశోర్ సంచలన ఆరోపణలు

-ఆధారాలు లేవు కానీ తన ఆరోపణలు మాత్రం నిజమేనన్న పీకే

-ఎక్కడో ఏదో తప్పు జరిగిందని సందేహం వ్యక్తం చేసిన జన్ సురాజ్ పార్టీ చీఫ్

-ఎన్నికల ముందు మహిళలకు రూ.10 వేలు పంచడంపై అధికార పార్టీపై ఫైర్




2

## ప్రభుత్వాలతో పోటీపడి

# సేవ చేశారు:

### సత్యసాయికి సీఎం రేవంత్ రెడ్డి ఘన నివాళి

-పుట్టపర్తిలో సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు -హాజరైన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

-పాలమూరు దాహార్తిని తీర్చిన ఘనత సత్యసాయి ట్రస్టుదేనని వ్యాఖ్య

-తెలంగాణలోనూ అధికారికంగా సత్యసాయి వేడుకలు జరుపుతామని ప్రకటన

‘మానవ సేవే మాధవ సేవ’ అనే సూత్రాన్ని కేవలం ప్రవచించడమే కాకుండా, ఆచరణలో చూపి ప్రభుత్వాలతో పోటీపడి ప్రజలకు ఉచిత విద్య, వైద్య సేవలు అందించిన మహనీయుడు శ్రీ సత్యసాయి బాబా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. పేదలకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను, ప్రాణం నిలిపే వైద్య సేవలను అందించి ప్రజల హృదయాల్లో భగవంతుడిగా నిలిచిపోయారని ఆయన అన్నారు.పుట్టపర్తిలో ఆదివారం జరిగిన శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.

2



## చంద్రబాబు పాలనలో

# రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారు.

పంటల ధరలు పతనమైనా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శ

దుబారా ఖర్చులకు కోట్లు కేటాయిస్తూ రైతులను విస్మరించారని ఆరోపణ

ఉచిత పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ వంటివి నిర్వీర్యం చేశారని ధ్వజం

ప్రభుత్వ వైఫల్యాలపై రైతులు కాలర్ పట్టుకునే రోజు వస్తుందని హెచ్చరిక

ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనలో రైతులు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయారని, వారి బతుకులు ఆగమ్యగోచరంగా మారాయని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. రికార్డు స్థాయిలో పంటల ధరలు పతనమైనా ప్రభుత్వం కనీసం కన్నెత్తి చూడటం లేదని, ఇది చంద్రబాబు దుర్మార్గ పాలనకు నిదర్శనమని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రైతులు తమ పంటలను తామే ట్రాక్టర్లతో దున్నేసుకునే దయనీయ పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు జగన్ ఒక సుదీర్ఘ ప్రకటన విడుదల చేశారు. “చంద్రబాబు గారూ, మీ దుర్మార్గ పాలనతో రైతుల ఒంటి మీద చొక్కా కూడా లేకుండా చేసి, ఇప్పుడు మళ్లీ వారి కాలర్ ఎగరేసేలా చేస్తామంటూ ప్రగల్భాలు పలకడం సిగ్గుచేటు. రైతుల కష్టాలు, కన్నీళ్లు కనిపించకుండా చేసేందుకే ‘రైతన్నా.. మీకోసం’ పేరుతో డైవర్షన్ పబ్లిసిటీ స్టంట్లు చేస్తున్నారు. గత 18 నెలల కాలంలో మీరు రైతుల కోసం ఎక్కడ, ఎప్పుడు నిలబడ్డారో చెప్పాలి” అని జగన్ నిలదీశారు. ప్రభుత్వం దుబారా ఖర్చులు చేస్తోందంటూ జగన్ తీవ్రంగా స్పందించారు. “మీరు తిరగడానికి మూడు విమానాలు, ఆరు




2

హెలికాప్టర్లు, మీ విదేశీ పర్యటనలు, రాజకీయ కక్ష సాధింపు కేసుల కోసం లాయర్లకు, మీ పబ్లిసిటీ పిచ్చికి, మీకు డప్పు కొట్టే ఎల్లో మీడియాకు కోట్లాది రూపాయలు తగలేస్తున్నారు గానీ, రైతులను ఆదుకోవడానికి మాత్రం మీకు మనసు రావడం లేదు” అని ఆయన ఆరోపించారు. పది వేల మందితో టెలికాన్ఫరెన్స్ పెట్టామని గొప్పలు చెప్పుకోవడం కాదని, పది మంది కలెక్టర్లకు ఫోన్ చేసి ధరల స్థిరీకరణకు నిధులు కేటాయించి రైతులను ఆదుకోవాలని ఎందుకు ఆదేశించలేకపోయారని ప్రశ్నించారు.

## మానవ రూపంలో అవతరించిన

# దేవుడు సత్యసాయి

-పుట్టపర్తిలో ఘనంగా సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు

-వేడుకలకు హాజరైన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

-సత్యసాయి ట్రస్ట్ ద్వారా విద్య, వైద్య, తాగునీటి సేవలను గుర్తుచేసిన ముఖ్యమంత్రి

-ఏపీ, తెలంగాణ ప్రభుత్వాల ఆధ్వర్యంలో అధికారికంగా వేడుకల నిర్వహణ

శ్రీ సత్యసాయి బాబా మానవ రూపంలో అవతరించిన దైవమని, ఆయన తన సామాజిక సేవ, ఆధ్యాత్మిక భావనలు, అహింసా మార్గంతో కోట్లాది మంది జీవితాలను ప్రభావితం చేశారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. “అందరినీ ప్రేమించు, అందరికీ సేవ చేయి.. ఎల్లప్పుడూ సాయపడు, ఎవరినీ నొప్పించకు” అనే బాబా బోధనలు విశ్వవ్యాప్తమని ఆయన అన్నారు. ఆదివారం పుట్టపర్తిలో జరిగిన సత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, “ఒక గొప్ప సంకల్పంతో 1926 నవంబర్ 23న సత్యసాయి బాబా ఈ పుణ్యభూమిలో అవతరించారు. తన 86 ఏళ్ల జీవితాన్ని ఇక్కడే గడిపి, భగవాన్ సాయి తత్వాన్ని ప్రపంచానికి అందించారు. జ్ఞానాన్ని పంచి, సరైన మార్గాన్ని చూపించారు” అని స్మరించుకున్నారు.

2



# మానవ రూపంలో అవతరించిన దేవుడు సత్యసాయి:

కేవలం 8 ఏళ్ల వయసు నుంచే ప్రార్థనలు, కీర్తనలు, భజనలతో దైవిక ఆలోచనలున్న వ్యక్తిగా బాబా ఉండేవారని తెలిపారు. 14 ఏళ్ల వయసులో, 1940 మే 23న, తన అసలు పేరు సత్యనారాయణ రాజును త్యజించి, తనను తాను 'సత్యసాయి'గా ప్రకటించుకున్నారని వివరించారు. దేవుళ్లు ఎక్కడో ఒకచోట అవతరిస్తారని, కానీ సత్యసాయి ఈ పవిత్ర భూమిని ఎంచుకున్నారని అన్నారు. చిత్రావతి నది ఒడ్డున ఉన్న పుట్టపర్తిని ఆధ్యాత్మిక, దైవిక కేంద్రంగా మార్చారని చంద్రబాబు ప్రశంసించారు.

సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస అనే పంచ సూత్రాలతో సత్యసాయి బాబా ఒక నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 1960లో సత్యసాయి సంస్థల స్థాపనతో ఆయన సేవలు విస్తృత రూపాన్ని సంతరించుకున్నాయని గుర్తుచేశారు. విశ్వశాంతి, విశ్వమానవ సౌభాగ్యం, సకల జనుల సంక్షేమాన్ని బాబా ఆకాంక్షించారని, అందుకే దేశవిదేశాల నుంచి ఎందరో సంపన్నులు, ప్రముఖులు స్వచ్ఛందంగా పుట్టపర్తికి వచ్చి ఆయన సేవా మార్గాన్ని అనుసరించారని తెలిపారు. ఎక్కడా దొరకని ప్రశాంతతను వారు ఇక్కడ పొందారని చెప్పారు.

సత్యసాయి బాబా భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన స్ఫూర్తి ఈ ప్రదేశమంతా నిండి ఉందని చంద్రబాబు అన్నారు. ప్రశాంతి నిలయాన్ని ఒక 'ఎనర్జీ సెంటర్' (శక్తి కేంద్రం)గా అభివర్ణించారు. సరిగ్గా 75 ఏళ్ల క్రితం ఇదే రోజున నిర్మించిన ప్రశాంతి నిలయం, ఆధ్యాత్మిక వేడుకలకు వేదికగా, భక్తుల కష్టనష్టాలకు పరిష్కార వేదికగా నిలిచిందని కొనియాడారు. 'మానవ సేవే మాధవ సేవ' అని విశ్వసించిన బాబా, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ద్వారా తన సేవలను మరింత విస్తరించారని తెలిపారు. వైద్యం, విద్య, తాగునీరు, మానసిక సంతృప్తి వరకు ప్రతీదాన్ని అందరికీ అందుబాటులోకి తెచ్చారని అన్నారు.

సత్యసాయి ట్రస్ట్ సేవలను వివరిస్తూ... 102 సత్యసాయి పాఠశాలల్లో 60,000 మంది విద్యార్థులు ఉచిత విద్యను పొందుతున్నారని, ట్రస్ట్ ఆధ్వర్యంలోని ఆసుపత్రుల ద్వారా ప్రతిరోజూ 3,000 మందికి వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడులోని 1,600 గ్రామాల్లో రూ. 550 కోట్ల వ్యయంతో 30 లక్షల మందికి పైగా ప్రజల దాహార్తిని తీర్చారని, చెన్నై తాగునీటి ప్రాజెక్టు ఆధునికీకరణకు రూ. 250 కోట్లు ఖర్చు చేశారని వివరించారు.

నేడు సత్యసాయి ట్రస్ట్ 140 దేశాల్లో 2,000 కేంద్రాలతో విస్తరించిందని, సత్యసాయి ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ప్రపంచవ్యాప్తంగా 10 జోన్లలో సాయి తత్వాన్ని, సేవలను ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు. సత్యసాయి సంస్థల్లో 7.50 లక్షల మంది సేవా సభ్యులు ఉండటం గర్వకారణమని అన్నారు. సత్యసాయి సేవలను ప్రపంచానికి చాటిచెప్పేందుకే రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఈ వేడుకలను నిర్వహిస్తోందని చంద్రబాబు స్పష్టం చేశారు. తెలంగాణలో కూడా అధికారికంగా శత జయంతి వేడుకలను నిర్వహిస్తున్నందుకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన అభినందించారు.

ఈ వేడుకల్లో ఉపరాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి నారా లోకేశ్ సహా పలువురు ప్రముఖులు పాల్గొని సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్నారు

# బంగాళాఖాతంలో 'సెన్యార్'... ముంచుకొస్తున్న తుపాను ముప్పు

బంగాళాఖాతంలో మరో తుపాను ముంచుకొస్తోంది. మలక్కా జలసంధి, దక్షిణ అండమాన్ సముద్రం పరిసరాల్లో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం రానున్న 24 గంటల్లో వాయుగుండంగా, ఆ తర్వాత తుపానుగా బలపడనుందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది.

ఈ తుపానుకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) సూచించిన 'సెన్యార్' అనే పేరును ఖరారు చేయనున్నారు. అరబిక్ భాషలో 'సెన్యార్' అంటే 'సింహం' అని అర్థం. ఈ నేపథ్యంలో ఏపీ, తమిళనాడు, ఒడిశా, బెంగాల్ వంటి తీర ప్రాంత రాష్ట్రాలు అప్రమత్తమవుతున్నాయి. తుపాను గమనం, దాని ప్రభావంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

**దశలవారీగా బలపడనున్న వ్యవస్థ**

ప్రస్తుతం సుస్పష్టంగా కొనసాగుతున్న అల్పపీడన ప్రాంతం, పశ్చిమ-వాయవ్య దిశగా ప్రయాణిస్తూ నవంబర్ 24 నాటికి దక్షిణ బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉందని ఐఎండీ అధికారులు అంచనా వేస్తున్నారు. వాయుగుండంగా మారిన తర్వాత, కేవలం 48 గంటల వ్యవధిలోనే ఇది మరింత బలపడి తుపానుగా రూపాంతరం చెందుతుందని స్పష్టం చేశారు.

తుపాను ఏర్పడే అవకాశాలు గణనీయంగా ఉన్నాయని నిర్ధారించుకున్న తర్వాత, ఐఎండీ శనివారం ఒక ప్రత్యేక సందేశాన్ని జారీ చేసింది. ఇలాంటి హెచ్చరికలు జారీ చేయడం వాతావరణ శాఖ ప్రోటోకాల్‌లో ఒక భాగం. వాతావరణ పరిస్థితులు తీవ్రంగా మారుతున్నాయని చెప్పడానికి ఇది ఒక సంకేతం.

**అధికార యంత్రాంగం అప్రమత్తం**

ఈ వాతావరణ మార్పులను తాము నిశితంగా గమనిస్తున్నామని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ మహాపాత్ర తెలిపారు. ఈ వ్యవస్థ వాయుగుండంగా మారిన క్షణం నుంచి ప్రతి 6 గంటలకు ఒకసారి, తుపానుగా రూపాంతరం చెందిన తర్వాత ప్రతి 3 గంటలకు ఒకసారి ప్రత్యేక బులెటిన్లను విడుదల చేస్తామని ఆయన వివరించారు. దీనివల్ల ప్రజలను, ప్రభుత్వ యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడానికి వీలవుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతానికి ఇవి ప్రాథమిక హెచ్చరికలు మాత్రమేనని, తుపాను తీరం దాటే ప్రదేశం, సమయంపై స్పష్టత రావడానికి మరికొంత సమయం పడుతుందని అన్నారు.

**అండమాన్‌కు భారీ వర్ష సూచన**

తుఫాను ప్రభావంతో నవంబర్ 22 నుంచి 27 వరకు అండమాన్, నికోబార్ దీవుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. ఈ సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని తెలిపింది. అల్పపీడన వ్యవస్థ బలపడే కొద్దీ గాలి వేగం మరింత పెరిగే ప్రమాదం ఉందని, అందువల్ల మత్స్యకారులు తక్షణమే సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని గట్టి హెచ్చరికలు జారీ చేసింది. ఇప్పటికే సముద్రంలో ఉన్నవారు వెంటనే సురక్షిత ప్రాంతాలకు తిరిగి రావాలని సూచించింది.

**గమనంపై వీడని ఉత్కంఠ**

ప్రముఖ ప్రైవేట్ వాతావరణ సంస్థ స్కైమెట్ వెదర్ కూడా ఈ వ్యవస్థ తుపానుగా మారుతుందని అంచనా వేసింది. అయితే, దాని మార్గంపై ఇప్పటికీ అనిశ్చితి నెలకొందని స్కైమెట్ చీఫ్ జి.పి. శర్మ పేర్కొన్నారు. ప్రస్తుత అంచనాల ప్రకారం, ఈ తుపాను తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ తీరాలను వదిలిపెట్టి, పశ్చిమ బెంగాల్ లేదా బంగ్లాదేశ్ వైపు పయనించే అవకాశాలు ఉన్నాయని ఆయన విశ్లేషించారు. అయినప్పటికీ, బంగాళాఖాతంలో ఏర్పడే తుపానుల గమనాన్ని ముందుగా అంచనా వేయడం చాలా కష్టమని, అల్పపీడన వ్యవస్థ మరింత బలపడ్డాకే దాని మార్గంపై ఒక స్పష్టత వస్తుందని తెలిపారు. భారతదేశ ప్రధాన భూభాగంపై దాని ప్రభావం ఏ మేరకు ఉంటుందో చెప్పడానికి మరికొన్ని రోజులు పడుతుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ప్రజలు అనవసరమైన ఆందోళనకు గురికావొద్దని, అధికారిక ప్రకటనల కోసం వేచి చూడాలని సూచించారు

# చంద్రబాబు పాలనలో రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారు.

ధాన్యం, మొక్కజొన్న, అరటి, కొబ్బరి, పత్తితో పాటు గతంలో కందులు, మినుములు, మిర్చి, పొగాకు, ఉల్లి, మామిడి వంటి పంటల ధరలు దారుణంగా పడిపోయినా ప్రభుత్వంలో చలనం లేదని జగన్ విమర్శించారు. "ఈ 18 నెలల్లో 16 సార్లు ప్రకృతి విపత్తులు వస్తే ఒక్కసారైనా ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి ఆదుకున్నారా? రైతుల పక్షాన మేము పోరాడితే మాపై ఎదురుదాడి చేస్తూ, అన్యాయంగా కేసులు పెడుతున్నారు. మిర్చి, మామిడి రైతుల విషయంలో చేసిన హడావుడి ప్రకటనలు ఆచరణలో ఏమయ్యాయి?" అని ధ్వజమెత్తారు.

తమ ప్రభుత్వ హయాంలో రైతులకు కల్పించిన భద్రత, భరోసాలను ఈ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని జగన్ ఆరోపించారు. "ఉచిత పంటల బీమాను రద్దు చేశారు. రైతులకు ఇవ్వాల్సిన రూ.600 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలు ఎప్పుడిస్తారు? ఎన్నికల్లో 'అన్నదాతా సుఖీభవ' కింద ఏటా రూ.20 వేలు ఇస్తామని చెప్పి, రెండేళ్లకు ఇచ్చింది కేవలం రూ.10 వేలు మాత్రమే. ఆర్బీకేలు, ఇ-క్రాప్, పొలం వద్దే పంట కొనుగోలు వంటి వ్యవస్థలన్నీ నాశనం చేశారు. రైతులు ఎరువుల కోసం బ్లాక్ మార్కెట్‌ను ఆశ్రయించే దుస్థితికి తెచ్చారు" అని జగన్ విమర్శించారు.

ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ మోసాలను, వంచనను, నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ, చంద్రబాబు కాలర్‌తో పాటు ఆయన పార్టీ నేతల కాలర్‌ను పట్టుకోవడానికి రైతులు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని మర్చిపోవద్దని జగన్ తీవ్రంగా హెచ్చరించారు.





# మరలా బెల్ట్ తెరిస్తే రూ.లక్ష అపరాధ రుసుము లేదా జైలు శిక్ష

– పూసపాటిరేగ:

భోగాపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల పూసపాటిరేగ మండలానికి చెందిన చెందిన ఇదివరలో బెల్ట్ షాపులు నిర్వహించి కేసులు నమోదైన వ్యక్తులను , బెల్ట్ నిర్వహిస్తున్నారనే అనుమానాస్పద వ్యక్తులను మండలం తహసిల్దార్ కార్యాలయంలో మండల మేజిస్ట్రేట్ ఎన్ వి రమణ ఎదుట హాజరుపరిచారు. అండర్ సెక్షన్ 129 ఆఫ్ బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ 2023 ప్రకారం ఒక సంవత్సర కాల పరిమితిలో మరలా బెల్ట్ షాపులు నిర్వహించి కేసులు నమోదైనచో లక్ష రూపాయల అపరాధ రుసుము చెల్లించుట లేదా జైలు శిక్ష అంగీకారంపై బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు. మద్యాన్ని అక్రమంగా తరలించినా అనధికార విక్రయాలు చేపట్టిన చర్యలు తప్పవని హెచ్చరించారు. భోగాపురం ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రవికుమార్ కూడా బెల్ట్ షాపు నిర్వాహకులను హెచ్చరించారు.అనధికార మద్యం విక్రయాలు చేపడితే జైలు శిక్ష తప్పదన్నారు.నిత్యం నిరంతరంగా నిఘా ఉంటుందని , కావునా ఎవరైనా అనధికార మద్యం దుకాణాలు తెరిస్తే చర్యలు తప్పవన్నారుఈ సమావేశములో అబ్కారీ శాఖ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ నెల 28న అమరావతికి కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ..

అధికారుల నివాస సముదాయాలకు ఒకే వేదికపై నుంచి పునాది రాయి వేయనుండటం విశేషం. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు నారాయణ, నారా లోకేశ్ తదితరులు హాజరుకానున్నారు.రాజధానిని ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చేసే ప్రణాళికలో భాగంగా, సీఆర్‌డీఏ ఇప్పటికే ఈ బ్యాంకులకు అవసరమైన భూములను కేటాయించింది. ఒకే రోజున ఇన్ని బ్యాంకుల భవనాలకు శంకుస్థాపన చేయడం ద్వారా అమరావతి అభివృద్ధికి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు నూతన ఉత్తేజం లభిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పరిణామం అమరావతి భవిష్యత్తుపై పెట్టుబడిదారులలో విశ్వాసాన్ని పెంచేందుకు దోహదపడుతుందని అంచనా వేస్తున్నారు

# ప్రభుత్వాలతో పోటీపడి సేవ చేశారు:

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాబా శత జయంతి వేడుకల్లో పాలుపంచుకోవడం తనకు లభించిన అరుదైన గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. సత్యసాయి జన్మించి నడయాడిన ఈ నేల ఎంతో పవిత్రమైనదని, ప్రపంచ నలుమూలల నుంచి ప్రముఖులు ఈ వేడుకలకు హాజరుకావడమే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనా రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.ప్రజలలోనే భగవంతుడిని చూసి, ప్రేమతో వారిని గెలుచుకున్న గొప్ప వ్యక్తి సత్యసాయి అని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. ఆయన చేసిన నిస్వార్థ సేవలే ఆయన్ను దైవంగా పూజించేలా చేశాయని అన్నారు. బాబా భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన స్ఫూర్తి కోట్లాది మందిలో నేటికీ సజీవంగా ఉందని చెప్పారు. "ప్రేమతో ఏదైనా సాధించవచ్చని బాబా నిరూపించారు. ఆయన ఆత్మ మనందరిలోనూ ఉంది. మీ అందరిలోనూ ఆ స్ఫూర్తి కనిపిస్తోంది" అని ఆయన సభికులను ఉద్దేశించి అన్నారు.సత్యసాయి ట్రస్ట్ సేవలు కేవలం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కే పరిమితం కాకుండా తమిళనాడు, కర్ణాటకతో పాటు ప్రపంచవ్యాప్తంగా 140 దేశాల్లో విస్తరించడం అభినందనీయమని సీఎం పేర్కొన్నారు. విద్య, వైద్యం, తాగునీరు వంటి కీలక రంగాల్లో ట్రస్ట్ అందిస్తున్న సేవలు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రత్యేకించి, ఉమ్మడి పాలమూరు (మహబూబ్‌నగర్) జిల్లాలో తీవ్రమైన తాగునీటి సమస్యను పరిష్కరించి ప్రజల దాహార్తిని తీర్చిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.సత్యసాయి ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. తెలంగాణలో ట్రస్ట్ సేవా కార్యక్రమాల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని విధాలా సంపూర్ణ సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. త్వరలోనే తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తామని ఈ వేదికగా ఆయన కీలక ప్రకటన చేశారు.

# బీహార్ ఎన్నికల్లో రిగ్గింగ్..

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో జన్ సురాజ్ పార్టీ (జేఎస్పీ) ఒక్క సీటు కూడా గెల్చుకోకపోవడంపై ఆ పార్టీ చీఫ్, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ తాజాగా మరోమారు స్పందించారు. మొన్నటి ఎన్నికల్లో ఎక్కడో ఏదో తప్పు జరిగిందని సందేహం వ్యక్తం చేశారు. పోలింగ్ కు ముందు తమ బృందం సేకరించిన ప్రజాభిప్రాయానికి, ఎన్నికల ఫలితాలకు అస్సలు సంబంధమే లేదని చెప్పారు. ప్రజాభిప్రాయానికి పూర్తి వ్యతిరేకంగా ఫలితాలు వచ్చాయని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని ప్రశాంత్ కిశోర్ ఆరోపించారు. అయితే, ఈ విషయాన్ని నిరూపించేందుకు తనవద్ద సరైన ఆధారాలు లేవని కూడా ఆయన చెప్పారు. తన పార్టీ ఒక్క సీటును కూడా గెల్చుకోలేకపోవడం తనకు బాధ కలిగించిందని అన్నారు. ఈ ఓటమితో తన రాజకీయ జీవితం ముగిసిందంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తోసిపుచ్చారు. వచ్చే ఐదేళ్లు బీహార్ లోనే ఉంటానని, ప్రజల్లోకి వెళతానని ప్రశాంత్ కిశోర్ పేర్కొన్నారు. ఈవీఎంలను మార్చారని ఆరోపించాలంటూ తనను కొందరు కోరుతున్నారని ప్రశాంత్ కిశోర్ మీడియాకు తెలిపారు. అయితే, ఓటమి పాలైన తర్వాత ప్రతీ అభ్యర్థి చేసే ఆరోపణలు ఇవేనని అన్నారు. అదే సమయంలో ప్రజలకు అస్సలు పరిచయమే లేని పార్టీలకు కూడా లక్షలాది ఓట్లు పోలవడంపై తనకు అనుమానాలు ఉన్నాయని చెప్పారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయనేందుకు ప్రస్తుతానికి తన వద్ద ఆధారాలు లేవని ఆయన వివరించారు.అయితే, ప్రాథమికంగా ఏదో జరిగిందనేది మాత్రం స్పష్టమని, అదేంటనేదానికి ప్రస్తుతం తన వద్ద సమాధానం లేదన్నారు. క్షేత్రస్థాయిలో చాలా విషయాలు పొంతన కుదరడం లేదని ఆయన చెప్పారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తర్వాత అధికార ఎన్డీయే కూటమి రాష్ట్రంలోని మహిళలకు రూ.10 వేలు పంచడంపై ప్రశాంత్ కిశోర్ విమర్శలు చేశారు. ఎన్నికల ముందు ప్రభుత్వం ఆ పథకం తీసుకురాకుంటే ఎన్డీయే కూటమి ఘోరంగా ఓటమి పాలయ్యేదని పీకే అభిప్రాయపడ్డారు

# యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను కలిసిన నందమూరి బాలకృష్ణ

ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో సమావేశమయ్యారు. లక్నోలోని సీఎం ఆదిత్యనాథ్ నివాసంలో ఆదివారం ఈ భేటీ జరిగింది. ఇది మర్యాదపూర్వక సమావేశమే అయినప్పటికీ, తన రాబోయే చిత్రం 'అఖండ 2' ప్రమోషన్లలో భాగంగానే బాలకృష్ణ చిత్ర బృందంతో కలిసి ఆయన్ను కలిసినట్లు స్పష్టమవుతోంది. ఈ సమావేశానికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.2021లో సంచలన విజయం సాధించిన 'అఖండ'కు సీక్వెల్‌గా వస్తున్న ఈ సినిమాకు బోయపాటి శ్రీను దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని డిసెంబర్ 5న 3డీ, ఐమ్యాక్స్ ఫార్మాట్లలో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.దాదాపు రూ.200 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ యాక్షన్ డ్రామా చిత్రంలో బాలకృష్ణ ద్విపాత్రాభినయం చేయనుండగా, ఆయన సరసన సంయుక్త మేనన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఆది పినిశెట్టి, ఎస్.జె. సూర్య కీలక పాత్రలు పోషిస్తున్నారు. తమన్ మరోసారి తన సంగీతంతో అంచనాలను పెంచుతున్నారు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన విశేషాలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఇటీవల విడుదలైన ట్రైలర్ కు ఆడియన్స్ నుంచి సూపర్ రెస్పాన్స్ వస్తోంది.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

అక్షర విజేత, చొప్పదండి



చొప్పదండి మండలంలోని మంగళపెల్లి గ్రామంలో కర్షక సొసైటీ చైర్మన్ ఏవన్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ వెల్మ తిరుపతిరెడ్డి,కాంగ్రెస్ యువ నాయకుడు వెల్మ బాలకృష్ణారెడ్డి,మాజీ వార్డ్ మెంబర్ బడుగులత, గ్రామస్తులు పాల్గొన్నారు

అక్షర విజేత

24 సోమవారం నవంబర్ 2025

# చిగురుమామిడిలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

**-మహిళా సంఘాల భవనాలకు నిధులు మంజూరు చేస్తాం- రాష్ట్ర, రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**





అక్షర విజేత: చిగురుమామిడి:

మహిళలకు ఆర్థిక చేయూతనిస్తూ వారిని ఉన్నత స్థానంలో నిలుపుతామని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మహిళా సంఘాలు నిర్ణయించిన మోడల్ చీరలను పంపిణీకి ఎంపిక చేశామని తెలిపారు. గ్రామ, మండల సమాఖ్య బాధ్యులు చీరల పంపిణీ బాధ్యతను తీసుకొని ప్రతి మహిళకూ చీరలు అందేలా చూడాలని అన్నారు మహిళలు ఐక్యంగా ఉండాలనే సందేశంతో చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఎటువంటి సమస్యలున్నా పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని అన్నారు. మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలనే ఉద్దేశంతో వడ్డీ లేని రుణాలకు సంబంధించిన వడ్డీని బ్యాంకులకు ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు, క్యాంటీన్లు, పెట్రోల్ బంకుల ఏర్పాటు, బస్సుల కొనుగోలు వంటి వ్యాపారంలో మహిళా సంఘాలకు ప్రభుత్వం తోడ్పాటునిస్తూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూస్తోందని అన్నారు. ఆడబిడ్డల ఆశీర్వాదం అన్ని దేవుళ్ళ కంటే ఉన్నతమైందని తెలిపారు. మహిళలు తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఇంటింటి సర్వే చేసిన సమయంలో ఆర్థికంగా అభివృద్ధి చెందిన కుటుంబాల్లో ఎక్కువ మంది చదువుకున్న వారేనని సర్వేలో తేలిందని తెలిపారు. అందువల్ల మహిళలు తమ పిల్లల చదువు పట్ల ఎక్కువ శ్రద్ధ చూపాలని అన్నారు. ఇప్పటికే నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేశామని, మరో సంవత్సరం మరో దఫా ఇండ్ల మంజూరు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. మహిళా సంఘాల భవనాల నిర్మాణానికి త్వరలోనే నిధులు కేటాయిస్తామని వెల్లడించారు. అనంతరం కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డిఓ మహేశ్వర్, డి ఆర్ డి ఓ శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి చిగురుమామిడి మండల సమాఖ్య అధ్యక్షురాలు గందె రజిత తదితరులు పాల్గొన్నారు



# ఇందిరా మహిళాశక్తి ఇందిరమ్మ చీరల పంపిణి.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఇందిరా మహిళాశక్తి రంగారెడ్డి జిల్లా డిఆర్డిఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమానికిముఖ్య అతిధిగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండలి విప్ పట్నం మహేందర్ రెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కార్పొరేషన్ చైర్మన్ లు మల్ రెడ్డి రాంరెడ్డి, చల్లా నర్సింహా రెడ్డి, కోదండరెడ్డి, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్, పీడీ శ్రీలత, జిల్లాకు సంబందించిన ఐకేపీ మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ చీరలను పంపిణీచేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:

పెద్ద శంకరంపేట్ మండల కేంద్రంలోనీ రైతు వేదికలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర మహిళలకు నాణ్యమైన చీరలను అందించాలని ఉద్దేశంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో మహిళకు నాణ్యమైన చీరలను అందించడం లో బాగంగా ఈరోజు ఇందిరమ్మ చీరలను పంపిణీచేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.

మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి అనే నినాదంతో ముందుకెళ్తున్నామన్నారు. ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులకు చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.

ఇంతకుముందు ప్రభుత్వములో మహిళలకు ప్రాధాన్యత ఎలా ఉన్నది ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో ఎలా ఉందో మార్పును గమనించాలని కోరారు. గత పది సంవత్సరాల్లో మహిళా సంఘాల్ని నిర్వీర్యం చేశారని విమర్శించారు. మళ్లీ ప్రజా ప్రభుత్వం వచ్చాక మహిళా సంఘాలను బలోపేతం చేసి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు.

గత ప్రభుత్వంలో దురదృష్టవశాత్తు మహిళా సంఘం సభ్యురాలు చనిపోతే వారు తీసుకున్న రుణాన్ని తిరిగి వసూలు చేసే వారని, కానీ ఇప్పుడున్న ప్రజా ప్రభుత్వంలో మహిళ ప్రమాద వశాత్తూ చనిపోతే తీసుకున్న రుణము మాఫీ చేయడంతో పాటుగా 10 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. పావలా వడ్డీ రుణాలు,మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, మహిళలు ఆర్థికంగా ఎదిగి కోటీశ్వరులను చేయడానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి లు ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాల కల్పన ఇవ్వడం జరిగిందని తెలిపారు.



ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా పెట్రోల్ పంపులు, వడ్డీ లేని రుణాలు, అద్దె ఆర్టీసీ బస్సుల నిర్వహన, మహిళా శక్తి క్యాంటీన్ లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, పేదలకు తెల్ల రేషన్ కార్డులు , సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలు కుటుంబ బాధ్యతలు తీసుకుంటారని ఇందిరమ్మ ఇళ్లు, కళ్యాణ లక్ష్మి చెక్కులు మహిళలకే ఇస్తున్నట్లు చెప్పారు.


18 సంవత్సరాలు వయస్సు దాటిన ప్రతి మహిళా సంఘం సభ్యులకు ఉచితంగా ఒక చీర ఇవ్వనున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సోమవారం నాడు ఎల్లంపల్లికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక..

**ఎర్ర రాజశేఖర్ కుటుంబాన్నీ పరామర్శించడానికి కదిలి వస్తున్న ఎమ్మార్పీఎస్ దండు.**

అక్షర విజేత షాద్నగర్.



షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామాన్ని రేపు సోమవారం ఎమ్మార్పీఎస్ అధినేత, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సందర్శించనున్నారు. ఇటీవలే కుల దృహంకార హత్యకు గురైన ఎల్లంపల్లి గ్రామానికి చెందిన దళితుడు ఎర్ర రాజశేఖర్ కుటుంబాన్ని పరామర్శించేందుకు ఆయన వస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నరసింహ మాదిగ తెలిపారు. కుల దృహంకార హత్యకు గురై అసువులు బాసిన ఎర్ర రాజశేఖర్ కుటుంబానికి ప్రభుత్వం ద్వారా పూర్తిస్థాయి న్యాయం జరిగి అదే విధంగా అంతకులకు కఠిన శిక్ష పడేందుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కార్యాచరణలో భాగంగా గ్రామాన్ని సందర్శించి ఎర్ర రాజశేఖర్ భార్య వాణి అదేవిధంగా తండ్రి మల్లేష్ తదితరు కుటుంబ సభ్యులను ఆయన స్వయంగా పరామర్శిస్తున్నట్లు తెలిపారు. కుటుంబాన్ని సందర్శించి పరామర్శించఇన ఈనేపథ్యంలో మందకృష్ణ మాదిగ రాక సందర్భంగా మరోసారి ఎల్లంపల్లి గ్రామం వార్తల్లో నిలుస్తుంది. ముఖ్యంగా ఎమ్మార్పీఎస్ దండు ఎల్లంపల్లి గ్రామానికి కదిలి వస్తుంది..

# జిల్లా అధ్యక్షులుగా మేడిపల్లి సత్యం

**- ఆనందోత్సవాలలో పార్టీ అభిమానులు**



అక్షర విజేత, చొప్పదండి:

కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా చొప్పదండి శాసనసభ్యులు డా. మేడిపల్లి సత్యం నియమితులైన సందర్భంగా చొప్పదండి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే క్రమంలో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో మేడిపల్లి సత్యం కి అవకాశంకల్పించారన్నారు. చిన్ననాటి నుండి కాంగ్రెస్ పార్టీ పట్ల ఇష్టంతో అంచలంచెలుగా ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ కరీంనగర్ జిల్లాలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారని, చొప్పదండి నియోజకవర్గంలో పార్టీని తిరుగులేని స్థాయిలో ఉంచడమే కాకుండా శాసనసభ్యుడిగా ఘన విజయం సాధించారన్నారు. మేడిపల్లి సత్యం నాయకత్వంలో జిల్లాలోని కాంగ్రెస్ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటుతామని దమ్మున్న యువ నాయకుడిని జిల్లాఅధ్యక్షులు గా ఎంపిక చేసినందుకు అధిష్టానానికి చొప్పదండి మండల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు,మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్ 50% మించకూడదని జీవో నెంబర్ 46ను రద్దు చేయాలి....

అక్షర విజేత దేవరకొండ రూరల్

సామాజికవేత్త, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ దేవరకొండ పట్టణంలో బిసి బాలికల విద్యార్థుల తో ఏర్పాటు చేసినటువంటి జాతీయ బిసి సంక్షేమ సంఘంసమావేశంలో విద్యార్థులు ఉద్యమల దిశగా ముందుకు వెళ్లాలనిఈ సందర్భంగా సామాజిక వేత్త,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్లు కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థలఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధంగా అమలు చేస్తామని చెప్పి ఇప్పుడు అభివృద్ధి నిధులసాకుతో బీసీలను మరోసారి మోసం చేయడానికి కుట్ర పన్నుతుందని జీవో నెంబర్ 46 తీసి 50% రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికలలో మించకూడదని వెంటనే ఎన్నికలు



జరపాలని క్యాబినెట్ తీర్మానించడాన్ని బీసీ సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. బీసీల పట్ల ఏమాత్రం ప్రేమ ఉన్న వెంటనే జీవోను రద్దుచేసి పార్టీ పరంగా కాకుండా చట్టబద్ధమైన రిజర్వేషన్ అమలు అయ్యేవరకు ఎన్నికలు జరపకూడదని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో వరికుప్పల ఆర్మీ శ్రీను, పున్న వెంకటేష్ నేత, రెడ్డి కోటేశ్వరరావు , అప్పం వీరయ్య, డా ఎఎలావుడియా భాష చౌహాన్, భీమగొని శివ గౌడ్ , విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆంక్షారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ యువనేత జంగం రమేష్ గౌడ్,



అక్షర విజేత గజ్వేల్

సిద్ధిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా నియమెత్తులైన అంక్షారెడ్డీనీ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీ కాంగ్రెస్ పార్టీ యువనేత జంగం రమేష్ గౌడ్ శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్ధిపేట జిల్లా లో పండగ వాతావరణం నెలకొంది. ప్రజలకు ఏళ్లవేళల అండగా ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ అలాగే కాంగ్రెస్ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరింస్తారని అని అన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.

అక్షర విజేత షాద్నగర్.



రంగారెడ్డి జిల్లా పంచాయతీ రాజ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాములు ఇంట్లో జరిగిన వివాహానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆయన దీవించారు. ఎమ్మెల్యే శంకర్ వెంట పెళ్లికి హాజరైన వారిలో షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కాంగ్రెస్ రాష్ట్ర గిరిజన కోఆర్డినేటర్ రఘునాయక్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, ఓబిసి సెల్ తాలూకా కన్వీనర్ చంద్రశేఖర్, మైనార్టీ నాయకులు మహమ్మద్ ఇబ్రహీం, ఉమ్మడి కొందురు మండలం కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, అప్పారెడ్డి గూడ మాజీ సర్పంచ్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు..

# సంక్షేమ శాఖ వనభోజన మహోత్సవం ఘనంగా నిర్వహించారు






అక్షర విజేత తెలకపల్లి
షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆద్వర్యంలో నిర్వహించిన వసతి గృహంలో వన భోజన మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ దేశాల ప్రకారం మరియు నాగర్ కర్నూల్ జిల్లా షెడ్యుల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఉమాపతి సర్ సూచనల ప్రకారం వన భోజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంతో వసతి గృహం సంక్షేమ అధికారి %ా%. రామస్వామి, వసతి గ్రహ సిబ్బంది మరియు విద్యార్థులు ఎంతానడం జరిగింది.
ఇట్టి కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం విద్యార్థులు చదువుతో పాటు, ఆటలు, పాటలు, క్విజ్ వంటి వాటి ద్వారం విద్యార్థులు మానసిక ఉల్లాసం, శారీరిక ఉల్లాసం ద్వారా విద్యార్థులు పరిపూర్ణమైన జ్ఞానమును పొంది మంచి పాయంగా తయారు చేయడు ఇట్టి కార్యక్రము. విద్యార్థులకు అన్ని సౌంకర్యములు కల్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వమునకు ప్రత్యేక ధన్యవాదములు.వన భోజనము ముఖ్య ఉద్దేశ్యం వసతి గృహము భయట ఒకరోజు ఆహ్లాదకర వాతావరణంలో ఆట, పాటల ద్వారా విద్యార్థులతో భోజనం చేయడం జరిగింది

# ఎర్ర రాజశేఖర్ కుల హత్య నిందితులను కఠినంగా శిక్షించాలి.

**హత్యకు కారణమైన పాత్రధారులనే కాదు దాని వెనక ఉన్న సూత్రధారులను కూడా గుర్తించి వారిని బయటకు రాకుండా కఠినంగా వ్యవహరించాలి.**

**హత్యపై ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి నిష్పక్షపాతంగా విచారణ చేయాలి.. మరల ఇలాంటి ఘటనలు జరగకుండా కఠినంగా వ్యవహరించాలి.**

**దోషులను కఠినంగా శిక్షించాలని కొందుర్గు అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన ధర్నా.**



అక్షర విజేత షాద్నగర్.
– య%శీ% ర్ పీ స్ కొందుర్గు మండల అధ్యక్షులు అనేగళ్ల ఆనంద్ మాదిగ.
ఎర్ర రాజశేఖర్ ది కుల దురహంకార హత్యనే అని ప్రేమించిన పాపానికి కుటుంబ సభ్యున్ని చంపి సజీవ దహనం చేయడమెంటని..? మనుషులమనేది మరిచి అమాయక దళిత బిడ్డను మట్టుబెట్టిన మానవ మృగాలను అత్యంత కఠినంగా శిక్షించాలని యం ర్ పి స్ కొందుర్గు మండల అధ్యక్షులు అనేగళ్ల ఆనంద్ మాదిగ డిమాండ్ చేశారు.
ఎల్లంపల్లి గ్రామం ఫరక్ నగర్ మండలంలో అదే గ్రామానికి చెందిన చంద్రశేఖర్ బిసి యాదవ కులానికి సంబంధించిన అమ్మాయిని కులాంతర వివాహం చేస్తున్నాడని కారణంతో చంద్రశేఖర్ అన్న రాజశేఖర్ ను తీసుకెళ్లి పాశవికంగా దాడి చేసి కిరాతకంగా పెట్రోల్ పోసి సజీవ దహనం చేయడానికి ఎమ్మార్పీఎస్ తీవ్రంగా ఖండిస్తూ య%శీ% ఆర్ పీస్ కొందుర్గు మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన ధర్నా చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వతంత్రం వచ్చి ఇన్నేళ్లు అవుతున్న కూడా ఇంకా కులం పేరుతో వివక్షతను చూపుతూ యాదవ కులానికి సంబంధించిన అమ్మాయిని ప్రేమించాడనే కారణంతో దళిత బిడ్డ చంద్రశేఖర్ పై కోపాన్ని పెంచుకొని వారి కుటుంబాన్ని అంతం చేయాలని కుట్రలో భాగంగానే చంద్రశేఖర్ గారి సోదరుడు రాజశేఖర్ ను సార్ పిలుస్తున్నాడని చెప్పి తీసుకెళ్లి చేతులు కాళ్లు కట్టేసి అతి కిరాతకంగా దాడి చేసి ఒంటిపై పెట్రోల్ పోసి పాషవికంగా సజీవ దహనం చేశారని ఇది అత్యంత హేయమైన సంఘటన అని అన్నారు.
ఈ హత్యకు పాల్పడ్డ పాత్రధారులే కాదు పరోక్షంగా ప్రత్యక్షంగా సూత్రధారులు కూడా ఉన్నట్టు కనబడుతుందని, ప్రేమ పేరుతో మా జోలికొస్తే చంపేస్తాం అనే హెచ్చరికను పంపడం కోసమే ఇది చేసినట్టు కనబడుతున్నది కావున ఈ ఘటన వెనుక ఉన్న సూత్రధారులను పాత్రధారులను అత్యంత కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ హత్యపై అనేక అనుమానాలు ఉన్న నేపథ్యంలో వాటిని నివృత్తి చేసేందుకు పాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు.
రాజశేఖర్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని ఇలాంటి కుల వివక్షతకు కేంద్రంగా ఉన్న ఎల్లంపల్లిలో కుల వివక్షత, దురహంకార ధోరణులు లేకుండా శాశ్వతంగా రూపుమాపే విధంగా అలాగే ఇలాంటి ఘటనలు మరలా జరగకుండా కఠినంగా వ్యవహరించాల్సిందే అని దాని కోసం ప్రభుత్వం అధికారులు కటినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో
గుండెం చెన్నయ్య మాదిగ, తెలంగాణ రమేష్ మాదిగ, కల్లాపురం యాదయ్య మాదిగ, శివ లింగం మాదిగ,పోతుల రత్నం మాదిగ, యువకులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు...

# తెల్కపల్లి మండల కేంద్రంలో ఘనంగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారి 58వ జన్మదిన వేడుకలు





అక్షర విజేత తెలకపల్లి
డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదినం సందర్భంగా ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అభిమానులు తెల్కపల్లి మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించి,కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఫిట్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి తోకల విష్ణువర్ధన్ యాదవ్ మాట్లాడుతూ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకుల కార్యదర్శిగా ఎనలేని సేవలు నిర్వహించి, పేద విద్యార్థులలో అత్యున్నత స్థాయికి తీసుకువెళ్లారని కొనియాడారు, పేదరికం తరిమికొట్టేందుకు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిరంతరం పోరాడుతున్నారని తెలియజేశారు. ఈ సందర్భంగా రెడ్డపాకుల శివశంకర్ మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సు కోసం తన ఉద్యోగ జీవితాన్ని వదిలేసి రాజకీయంగా ప్రజల్ని చైతన్యం చేస్తూ, పేదరికం తరిమికొట్టి శ్రీమంతుడు చేయాలని లక్ష్యంతో పనిచేస్తున్నారని తెలిపారు, జ్ఞాన యోధ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను నిర్వహించడం సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్ సార్ అభిమానులు మిద్దె ధర్మరాజ్,మంతటి ఆనంద్, రామస్వామి,భరత్ మల్లేష్, సంపత్ కుమార్, శివ, వీరస్వామి, భారీగారి పరమేశ్వర్, మల్లేష్, ఆంజనేయులు,జగన్, తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో డిఏ ఫర్నిచర్ షోరూమ్‌ను ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే





అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :
నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వినాయక్ నగర్ లో ఆదివారం డిఏ ఫర్నిచర్ షోరూమ్ ని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే సూర్యనారాయణ గుప్తా లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ నగరం రోజురోజుకి తెలంగాణలోని అభివృద్ధి చెందుతున్న నగరాల్లో నెంబర్ వన్ గా నిలవడం సంతోషంగా ఉందన్నారు. ఒకప్పుడు ఏ చిన్న ఫర్నిచర్ అవసరం ఉన్న హైదరాబాద్, ఇతర మహా నగరాలకు వెళ్లి ఖరీదు చేసుకొని రావాల్సి ఉండేదని ఆయన అన్నారు. కానీ ఇప్పుడున్న పరిస్థితులకు భిన్నంగా నిజామాబాద్ నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని నగరంలో డిఏ ఫర్నిచర్ షోరూమ్ ని స్థాపించిన యాజమాన్యం సాయ రెడ్డి, స్వప్న అనే దంపతులు నిజామాబాద్ లాంటి నగరాల్లో అత్యాధునిక టెక్నాలజీ తో కూడిన ఫర్నిచర్ షోరూమ్ ని ఇక్కడ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అదేవిధంగా మాట్లాడుతూ నగరంలో ఆదివారం రోజు ఆరవ బ్రాంచ్ ను స్థాపించడం ఆనందంగా ఉందన్నారు. తక్కువ బడ్జెట్ తో నాణ్యమైన, మన్నికైన ఫర్నిచర్ అందించడం తమ ప్రత్యేకత అని అన్నారు. ఏ ఫర్నిచర్ షాపుల్లో లభించని విధంగా తమ షాపులో తక్కువ ధరకు అన్ని రకాల ఫర్నిచర్ లను కస్టమర్లకు అందించడం జరుగుతుందన్నారు. తమ షోరూమ్ కు వచ్చి జిల్లా ప్రజలు ఆదరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జడ్పిటిసి ఫోరం రాష్ట్ర కార్యదర్శి మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హలో మత్స్యకార చలో కరీంనగర్.

**-టిఎంకెఎంకెఎస్ రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయండి.**

**-రాష్ట్ర ఉపాధ్యాక్షులు చెనమోని శంకర్.**





అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
మత్స్య వృత్తి రక్షణ మత్స్య కార్మిక సంఘం 4వ మహాసభలను మొదటి రోజు నవంబర్ 25న వేలాది మంది మత్స్యకారులతో బారీ ప్రదర్శన బహిరంగ సభతెలంగాణ మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభలు నవంబర్ 25, 26, 27 తేదీలో కరీంనగర్ జిల్లా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాబోయే బడ్జెట్లో మత్స్య వృత్తి రక్షణ మత్స్యకారుల సంక్షేమానికి చేయాలని ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చే విధంగా మత్స్యకారులు మత్స్య కార్మికుల భారిగా ప్రదర్శన బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాము. అని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులు చెనమోని శంకర్, రంగారెడ్డి జిల్లా సహాయ కారదర్శి బోద్రమోని నరసింహ తెలిపారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ జన్మదిన వేడుకలు....



అక్షర విజేత దేవరకొండ రూరల్
దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బంజారా ముద్దుబిడ్డ, నిస్వార్థపరుడు, నిత్యం ప్రజల్లో ఉండే ప్రజా సేవకులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆదివారం దేవరకొండ పట్టణంలోని కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టి వి ఎన రెడ్డి,బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు,బిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ,దండేకర్ ప్రసాద్,రమావత్ రమేష్, కేతావత్ శంకర్,జనీబాబా,పొట్ట మధు,అఫ్రోజ్,జమిర్ బాబా, ముదిగొండ హరిదాస్ ,సుధాకర్,నేనావత్ నాగార్జున్, జంగయ్య,వాడిత్య గణేష్, ప్రశాంత్, విక్కి, చాట్లా రాములు పాల్గొన్నారు.

# మృతని కుటుంబానికి అండగా నిలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం..

**- ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు 50 కిలోల బియ్యం పంపిణీ**





అక్షర విజేత, కమలాపూర్:
కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన జంగిల్ మొగిలిఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మౌటం కుమారస్వామి ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా మౌటం కుమారస్వామి మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు మృతుల కుటుంబాలకు నిరుపేద కుటుంబాలకుసాయం చేస్తూ అండగ నిలబడుతున్నాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంల మాజీ ఎంపిటిసి అంకుస్, మాజీ వార్డ్ మెంబర్ మౌటం సాంబయ్య,మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్లు మౌటం కుమారస్వామి,మౌటం బిక్షపతి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్ల శ్రీనివాస్, శనిగరపు పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యమే సమాజ అభివృద్ధికి పునాది.

**- ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి.**

**- ఇన్ముల్ నార్వలో విజయ్ చంద్ర హాస్పిటల్ ప్రారంభోత్సవం.**

అక్షర విజేత షాద్నగర్.
ప్రజల ఆరోగ్యం బాగుంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని ప్రజల ఆరోగ్య పరిరక్షణ కొరకు గ్రామీణ ప్రాంతంలో హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలోని ఇన్ముల్ నార్వ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన విజయ్ చంద్ర హాస్పిటల్ ప్రారంభోత్సవం లో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ హాస్పిటల్ ప్రజలకు నాణ్యమైన పారదర్శకమైన వైద్య అందించాలని యాజమాన్యానికి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అజయ్ నాయక్,బీఆర్ఎస్ నాయకులు.గోపాల్ నాయక్,శ్యామ్ రెడ్డి, శివ చారి,పెంటోన్నోల్ల గణేష్,సతీష్ గుప్త,డీలర్ కుమార్,రమేష్ యాదవ్, బాలరాజ్, మల్లేష్, రవి ముదిరాజ్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

-పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్









అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : బీసీల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా ధర్మపురి సంజయ్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల లో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చామని, రాష్ట్రంలో 17 డీసీసీ పదవులను బీసీలకు ఇచ్చాము,75 శాతం బీసీ ఎస్టీ ఎస్టీలకు ఇచ్చామమని తెలిపారు. కాంగ్రెస్ చేపట్టిన బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ దేశ చరిత్రలో నిలిచిపోతుందని, కాంగ్రెస్ పార్టీ మున్నూరు కాపు సామాజికవర్గ అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మున్నూరు కాపు బిడ్డలను పిసిసి స్థాయికి చేర్చిందని, మున్నూరు కాపులపై కాంగ్రెస్‌కు అనుబంధం ఎనలేనిదని అన్నారు. శనివారం ప్రకటించిన డీసీసీ కమిటీల్లో 16 మంది బీసీ నేతలకు చోటు కల్పించడం మా ప్రభుత్వ బీసీ సంకల్పానికి నిదర్శనమన్నారు. కులభిమానం తప్పు కాదు, కానీ కులపిచ్చి ఉండకూడదని, బీసీలు 56 శాతం ఉన్నారనే విషయాన్ని ఎప్పుడూ మర్చిపోవద్దన్నారు. బీసీల అభ్యున్నతికి సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి పనిచేస్తున్నామన్నారు. జిల్లా అభివృద్ధిని ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. నేను పిసిసి అధ్యక్షుడిని అవుతానని నా గురువు స్వర్గీయ శ్రీనివాస్ ఓ జర్నలిస్టుతో మాట్లాడుతూ నమ్మకం వ్యక్తం చేసిన మాటలు నన్ను మరింత బాధ్యతతో నడిపిస్తున్నాయని గుర్తు చేశారు. డీ శ్రీనివాస్ నాకు రాజకీయ గురువు ఆయన మరణం ఆశ్చర్యకరమని, ఆయన ఆశయాలకు అనుగుణంగా బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.రాజకీయ ఓనమాలు నేర్పిన వ్యక్తి, ఎలక్షన్‌లో ఓడినప్పుడూ నాకు బాసటగా నిలిచిన మా గురువు దివంగత నేత ధర్మపురి శ్రీనివాస్ స్మరించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. డి.శ్రీనివాస్ ని గుర్తుకు తెచ్చారనీ ఖమ్మం నుండి ఒక నాయకుడు ఫోన్ చేసి అభినందించినట్లు తెలిపారు. బీసీలు ఐక్యం కావాల్సిన అవసరం ఉందని, బీసీ కులాలన్నీ ఏకతాటిపైకి రావాలి తీసుకురావాలని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

. . . అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కి నిధులు తెస్తాం : ప్రభుత్వ సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి





అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కి నిధులు తెస్తామని, ఇందు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుస్తామని ప్రభుత్వ సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. దివంగత నేత ధర్మపురి శ్రీనివాస్ ప్రజల మనిషి అని, పిల్లల భవిష్యత్ కోసం సీఎం రేవంత్ ప్రయత్నిస్తున్నారన్నారు. త్వరలోనే ఫీజు రీ యంబర్స్ మెంట్ నిధులు విడుదల చేస్తామని,కాంగ్రెస్ తోనే అబివృద్ధి సాధ్యమన్నారు. కొత్త కాలేజీలు ఏర్పాటు మాతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు ఈరావత్రి అనిల్, అన్వేష్ రెడ్డి, తాహెర్ బిన్, వ్యవసాయ రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలితతో పాటు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సాహిత్యానికి పుట్టినిల్లు విజయనగరం

నెల్లిమర్ల:

విజయనగరం సాహిత్యానికి పుట్టినిల్లు అని ఇక్కడ మహాకవి గురజాడ వంటి మహానుబావులు పుట్టారని సెంచూరియన్ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డీఎన్ రావు కొనియాడారు. 1904 లో సాహిత్యంలో నోబుల్ బహుమతి పొందిన స్పెయిన్ రచయిత జోస్ ఎచేగరే రాసిన నాటకాన్ని ప్రముఖ రచయిత పూలబాల వెంకట్ ప్రసాద్ తెలుగులో 'ఏ దేశమేగినా%-% అనే పేరుతో అనువదించారు. శనివారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ డి.ఎన్.రావు ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ రెండు వందల ఏళ్ల కిందట భారత్ లో ఉన్న పరిస్థితులు స్పెయిన్ లో కూడా ప్రతిబింభించేవన్నారు. స్పెయిన్ సంస్కృతి , భారతీయ సంస్కృతికి దగ్గరగా ఉంటుందన్నారు. నేటికి భారత్ లో గొండ్లు జాతికి చెందిన వారిలో కన్యాశుల్కం అమల్లో ఉందన్నారు.

ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ స్పానిష్ భాషలో నోబెల్ బహుమతి గెలుచుకున్న నాటకాన్ని తెలుగులోకి అనువదించడం గర్వకారణమన్నారు. సంఘసేవలో కూడా వెంకట్ ప్రసాద్ ముందుండటం గొప్ప విషయమని కొనియాడారు. ఫ్రెంచ్, జర్మన్, స్పానిష్, జపనీస్, ఇంగ్లీష్, ఇటాలియన్ భాషల్లో ప్రావీణ్యం కలిగి ఉండటం గొప్ప విషయమన్నారు. ఆరు భాషల్లో 60 పుస్తకాలు రాయడం సాహిత్యంలో ఆయన ప్రావీణ్యానికి నిదర్శనమని చెప్పారు.

కార్యక్రమంలో

ప్రముఖ రచయిత పూలబాల వెంకట్ ప్రసాద్, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి, రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా రచయిత రాజశేఖర్ వ్యవహరించారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.






# నరసన్నపేట గ్రామంలో చీరల పంపిణీ కార్యక్రమం

అక్షర విజేత గజ్వేల్

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం నరసన్నపేట గ్రామంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉడేం తిరుపతి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను చూసి మహిళలు సంతోషపడుతున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ శ్వేత నారం రెడ్డి,అశోక్ రెడ్డి,గ్రామ మహిళ సంఘాల సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# అందులను ఎట్టి పరిస్థితుల్లో చులకన భావంతో చూడకూడదు..

## -సరైన శిక్షణ ఇస్తే సాధారణ మనుషులకంటేఎక్కువగా ప్రయోజకులవుతారు..

## -స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ అందుల వసతి గృహం ప్రారంభోత్సవంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్..



అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :

పుట్టడంతోనే అంధులుగా విధి వక్రీకరించి జన్మించిన వారిని చూసి సమాజం చులకన భావంతో చూస్తారని మొదటగా అందుల పట్ల ఆ భావాన్ని తీసివేస్తే వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయవచ్చు అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా పేర్కొన్నారు. ఆదివారం నగర శివారులోని ముబారక్ నగర్ పరిధిలోని తారకరామా నగర్ కాలనీలో స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో నూతనంగా ప్రత్యేకంగా అంధ విద్యార్థుల కోసం నూతనంగా నిర్మించిన వసతి గృహాన్ని ఆదివారం అర్బన్ ఎమ్మెల్యే లాంఛనంగా ప్రారంభించారు. అంతకుముందు పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి, సొసైటీ కార్యదర్శి సిద్దయ్యలు నూతన హాస్టల్ వసతి గృహప్రవేశం సందర్భంగా యజ్ఞ హోమ కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ మానసిక దివ్యంగా అంద విద్యార్థులకు ప్రత్యేక విద్యను అందిస్తూ వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీస్తున్న సిద్దయ్య వారి సిబ్బందికి అభినందనలు తెలిపారు. మానసిక దివ్యాంగ, అంత విద్యార్థుల పట్ల ఎవరు కూడా హేళన చేయకూడదని అవసరమైతే, కుదిరితే వారికి ప్రేమను పెంచాలే తప్ప వారిలో ఉన్న ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయవొద్దని ఆయన కోరారు. ఎమ్మెల్యేగా తన వంతు మానసిక దివ్యంగా విద్యార్థులకు స్నేహ సొసైటీ లో చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక నిధులు తీసుకురావడమే కాకుండా, తమ సొంత ట్రస్టు ద్వారా ఏదైనా సాయం కోరితే తప్పకుండా నెరవేరుస్తానని వారికి భరోసా కల్పించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ముక్క దేవేందర్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యేకు శాలువాతో ఘనంగా సత్కరించారు.





